సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
సోమవారం, ఆగస్టు 26, 2024

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



- రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో నిర్వహణ
- హాజరైన 46 కంపెనీలు.. తరలివచ్చిన యువతీ యువకులు


2లో

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీకుమార్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : రాజన్న సిరిసిల్ల జిల్ల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా చేన్నమనేని శ్రీ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాజీవ్ నగర్ లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేన్నమనేని శ్రీ కుమార్, ప్రధాన కార్యదర్శి గా రాందాస్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, ప్రసాద్ రావు, శ్యాం కుమార్, వేణు, మ హేష్, ఎండి రఫీ, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



## నేడు ఏఎంసీ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ

తెలంగాణ ప్రభ (కోటగిరి) : కోటగిరి ఉమ్మడి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పదవి బాధ్యతలను స్వీకరిస్తున్నారని మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ నాపై నమ్మకంతో చైర్మన్ పదవి అప్పజెప్పినందుకు వారి నమ్మకాన్ని ఏనాడు మర్చిపోలేనని పాత్రికేయులతో తెలిపారు. వారికి పదవి బాధ్యతల స్వీకరిస్తున్న శుభ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఉమ్మడి మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.






# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ లో నిర్వహణ
- హాజరైన 46 కంపెనీలు.. తరలివచ్చిన యువతీ యువకులు

**నా తెలంగాణ, (వేములవాడ) :** యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ మెగా జాబ్ మేళా ఆదివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు దాదాపు 46 వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు.

అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గురుకుల విద్యాలయాల్లో ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇటీవల టీచర్ల నియామకానికి మెగా డీఎస్సీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించి, కీ కూడా విడుదల చేసిందని తెలిపారు. అలాగే గ్రూప్–4 ఉద్యోగాలకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొనసాగుతుందని, గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా పూర్తి చేసి, మెయిన్స్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని వివరించారు. దాదాపు ఈ ఎనిమిది నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు.

యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెలుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత, తల్లి దండ్రులు భాగస్వామ్యులు కావాలని కోరారు. జాబ్ మేళాలు ప్రతి ఆరు నుంచి ఎనిమిది నెలలకు ఒక్కసారి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘువేందర్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.









# బీసీ రిజర్వేషన్ల భిక్ష బీపీ మండల్ దే

### పాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు

## డాక్టర్ సంగని మల్లేశ్వర్




**నా తెలంగాణ, (వరంగల్) :** భారతదేశంలో ఓబీసీలకు రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయం కేవలం జనగణన చేయక పోవడమే ప్రధాన కారణమని పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ, మహాత్మ జ్యోతిరావుపూలే ప్రాంగణములో బీపీ మండల్ 106వ జయంతి సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఓబీసీలు విద్యా , ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్ గా ఉన్నప్పటివేనని కొనియాడారు. వెనుకబడిన తరగతులకు జరుగుతున్న అన్యాయాన్ని అనేక రకాల అధ్యయనాల ద్వారా 1980లో 40 అంశాలతో కూడిన నివేదికను ఇవ్వడం జరిగింది. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేక సంవత్సరాల పాటు కాలాయాపనతో అమలుకు నోచుకోలేదు. తదుపరి వచ్చిన విపి.సింగ్ ప్రభుత్వం విద్య , ఉపాధి రంగాల్లో 27శాతం రిజర్వేషన్లు అమలు చేసింది.ఓబీసీల జనగణన చేయకుండా జాప్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కల్గించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడురి శాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ పెద్ద బోయిన వెంకటయ్య, డాక్టర్ వంగాల సుధాకర్, కంజర్ల నర్సింహరాములు, మోటే చిరంజీవి, డాక్టర్ శంకర్, సురేందర్, నీలం ప్రనూప్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఏఎంసీ ప్రమాణ స్వీకారం

## పోచారం, కాసుల రాక





**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ నూతన పాలక కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షేట్కార్, వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్,మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి హాజరైతున్నారని మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ ఒక ప్రకటనలో పాత్రికేయులతో తెలిపారు. ఈ నూతన పాలక కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయా మండలాల మాజీ జెడ్పీటిసి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు సహకార సంఘ అధ్యక్షులు ఉమ్మడి మండలాల గ్రామ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

### రీడింగ్ తీయడంలో జాప్యం..

## వినియోగదారులకు నష్టం

### సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సహకార విద్యుత్ సంస్థలు సక్రమంగా రీడింగ్ తీయకపోవడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 30 రోజులకు మించి తీయడం వల్ల విద్యుత్ వినియోగదారులు గృహలక్ష్మి పథకానికి అర్హులు కాకుండా పోతున్నారు అన్నారు. ఇలాగే 35 రోజులకు రీడింగ్ తీయడం వల్ల కుసుమ గణేష్ అనే వినియోగదారుడు 19 యూనిట్లు ఎక్కువ రావడం వల్ల గృహజ్యోతికి వర్తించకుండా పోయిందని సిజి ఆరిఫ్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. రీడింగ్ తీయడంలో వినియోగదారులు నష్టపోకుండా చూడాలని అధికారులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి సహాయ కార్యదర్శి కుసుమ గణేష్, చిప్ప దేవదాస్, చీకోటి అనిల్, వేముల పోశెట్టి పాల్గొన్నారు.



## కులగణన చేసిన తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమండ్లు
- ఘనంగా బీపీ మండల్ జయంతి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** కుల గణన చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమండ్లు డిమాండ్ చేశారు. ఆదివారం బీపీ మండల్ 106వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీర వేణి మల్లేష్ యాదవ్, తడుక కమలాకర్, కంచర్ల రవి గౌడ్, ప్రసాద్, కందుకూరి రామ గౌడ్, తిరుపతి శ్రీకాంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మరియమ్మ దేవి ప్రథమ ఆలయ మహోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మరియమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో దేవికి ప్రత్యేక పూజలు చేసి నూతన వస్త్రాలను సేకరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ సంఘ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ఏకైక పరిష్కారం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** పాత పెన్షన్ పునరుద్ధరణ ఏకైక పరిష్కారమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం జరిగిన టీఎస్ యుటిఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులు మరణించిన ఉద్యోగులకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చెందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడంలోనే మోసం ఉందని అన్నారు. సర్వీసు ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## ఆక్కు ప్రెషర్ మాగ్నెటిక్ చికిత్స శిబిరం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని షాదీఖానా కార్యాలయంలో ఆకు ప్రెషర్ ,మాగ్నెటిక్ వివిధ వ్యాధులకు సంబంధించిన చికిత్స శిబిరాన్ని పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల వారు పలు వ్యాధులకు చికిత్స చేసుకోగలరని గంధపు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ మాజీ ఎంపీపీ గంధం పవన్ కేశ వీరేశం గట్ల విట్టల్ ధనరాజ్ మన్సూర్ గంధపు దత్తు శ్రీకాంత్ సంతు లైన్స్ క్లబ్ డైమండ్ సభ్యులు తెల్ల రవికుమార్ శ్రీపద్ చెర్రీ పాల్గొన్నారు.



# నేను సెలబ్రిటీ మాత్రమే..

# పబ్లిక్ ప్రాపర్టీని కాదు

సెలబ్రిటీలను చూడగానే ముఖ్యంగా సినీ నటీనటులు కనిపిస్తే వారితో సెల్ఫీలు తీసుకోవడానికి అభిమానులు ఆసక్తి చూపుతుంటారు. కెమెరామెన్‌లు అయితే వారిపైపు దూసుకుపోతారు. అయితే, కొందరు సెలబ్రిటీలు అభిమానులతో సెల్ఫీలు దిగుతుంటారు. మరి కొందరు వారి నుంచి తప్పించుకుని వేగంగా వెళ్లిపోతారు. మరి కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. ఇక ఫొటోగ్రాఫర్స్ అయితే వెంటపడి మరీ సెలబ్రిటీలను ఫొటోలు తీస్తుంటారు. వీటిలో నటి తాప్సీ ఏ కోవకు చెందిన నటినో తెలుసా? మొదట్లో దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగు, తమిళం భాషల్లో కథానాయికగా నటించి పేరు, డబ్బు గడించిన నటి తాప్సీ. ఆ తరువాత బాలీవుడ్‌లో అవకాశాలు రావడంతో దక్షిణాది చిత్రాలపై చిన్నచూపు చూపడం మొదలెట్టారు. ముఖ్యంగా తెలుగు దర్శకులు హీరోయిన్ల బొడ్డు, నడుము ఎక్కువగా చూపిస్తుంటారని ఆరోపణలు చేసి వివాదాస్పద నటిగా ముద్ర వేసుకున్నారు. ఆ తరువాత మాట మార్చి తానలా అనలేదు అంటూ రాగాలు తీశారనుకోండి. కాగా ఇటీవల ఒక భేటీలో ఫొటోగ్రాఫర్లతో గొడవ గురించి స్పందిస్తూ 'నేను సెలబ్రిటీనే అయితే పబ్లిక్ ప్రాపర్టీని కాదు. ఈ రెండింటికీ చాలా వ్యత్యాసం ఉంది. దీనిపై నాకు పూర్తి క్లారిటీ ఉంది. నాపై ఎవరైనా అరిస్తే ఊరుకోను. వెంటనే తిరిగి సమాధానం ఇచ్చేస్తాను. కెమెరాలతో నాపైకి దూసుకురావడం, ఫిజికల్ గా హ్యాండిల్ చేయడం ఏంటి..? ఇది కరెక్ట్ కాదు. ఇబ్బంది ఎదురైనప్పుడు తెర వెనుక లేదా ముందు స్త్రీలు లేదంటే లేదు అంతే.. నేను మొదట అమ్మాయిని.. ఆ తరువాతనే నటిని. నేనిలా చెప్పడం వల్ల ఈ వృత్తికి తగిన వ్యక్తిని కాదు అని భావించవచ్చు. అయితే నటన నాకు నచ్చిన వృత్తి' అని నటి తాప్సీ పేర్కొన్నారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.